प्रेस प्रकाशनी PRESS RELEASE

भारतीय रिज़र्व बैंक
RESERVE BANK OF INDIA

वेबसाइट : www.rbi.org.in/hindi
Website : www.rbi.org.in
ई-मेल/email : helpdoc@rbi.org.in

**संचार विभाग**, केंद्रीय कार्यालय, शहीद भगत सिंह मार्ग, फोर्ट, मुंबई - 400 001
**Department of Communication**, Central Office, Shahid Bhagat Singh Marg, Fort, Mumbai - 400 001 फोन/Phone: 022 - 2266 0502

14 అక్టోబర్ 2024

# పత్రికా ప్రకటన

## శ్రీ కాళహస్తి పట్టణ సహకార బ్యాంకు లిమిటెడ్, ఆంధ్ర ప్రదేశ్ పై భారతీయ రిజర్వు బ్యాంకు వారి ఆర్థిక జరిమానా విధింపు

బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టము 1949, సెక్షన్ 31 లో పొందుపరచిన అధికరణములను పాటించనందులకుగాను శ్రీ కాళహస్తి పట్టణ సహకార బ్యాంకు లిమిటెడ్ ఆంధ్ర ప్రదేశ్ పై భారతీయ రిజర్వు బ్యాంకు తమ ఉత్తర్వు తేది అక్టోబర్ 04, 2024 ద్వారా రు.50,000/-(అక్షరాల ఏభై వేల రూపాయలు మాత్రమే) ఆర్థిక జరిమానా విధించినది. బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టము 1949 లోని సెక్షన్ 47 ఎ(1) (సి) మరియు సెక్షన్ 46(4)(i) మరియు సెక్షన్ 56 ల ద్వారా తమకు సంక్రమించిన అధికారాలకు లోబడి రిజర్వు బ్యాంకు ఈ జరిమానా ను విధించడమైనది.

చట్ట బద్ధ ఆదేశాలను పాటించ లేదని తనిఖీ నివేదికలో పొందుపరచిన అంశాలను, తత్సంబంధిత సమాచార పత్రాలను పరిగణన లోకి తీసుకుని, చట్ట బద్ధ ఆదేశాలను పాటించుటలో వైఫల్యము చెందినందులకుగాను సదరు బ్యాంకుపై ఎందుకు ఆర్థికజరిమానా విధించరాదో వివరణ కోరుతూ నోటీసు ఇవ్వడమైనది. ఈ బ్యాంకు సమర్పించిన వివరణ పరిశీలించిన మీదట, వ్యక్తిగత మౌఖిక విచారణ లో వాదన విన్నమీదట, రిజర్వు బ్యాంకు వారు సూచించిన చట్టబద్ధమైన ఆదేశాల ఉల్లంఘన జరిగిందని నిర్ధారించుకుని ఈ బ్యాంకు పై ఆర్థిక పరమైన జరిమానాను విధించడమైనది.

2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆడిటర్ నివేదిక తో పాటు బ్యాంకు యొక్క ఖాతాలు మరియు బ్యాలెన్స్ షీట్ లను నిర్ణీత మూడు నెలల లోపు భారతీయ రిజర్వు బ్యాంకు కి సమర్పించడంలో బ్యాంకు విఫలమైంది.

ఈ చర్య నియంత్రణ అనుపాలనల లోపాలపై ఆధారపడి తీసుకున్నదే తప్ప, బ్యాంక్ తన వినియోగదారులతో కుదుర్చుకున్న ఏదైనా లావాదేవీ లేదా ఒప్పందం యొక్క చెల్లుబాటుపై వ్యక్తీకరించే అభిప్రాయంగా

అన్వయించుకోరాదు. మరియు, ఈ ద్రవ్య జరిమానా విధించడం వలన బ్యాంకుకు వ్యతిరేకంగా భారతీయ రిజర్వు బ్యాంకు తీసుకునే ఏ ఇతర చర్య ప్రతికూల ప్రభావం చూపదు.

**(పునీత్ పంచోలీ)**
చీఫ్ జనరల్ మేనేజర్

**పత్రికా ప్రకటన: 2024-2025/1285**